# రచ్చ రంబోలా!







- కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తోపులాట
- పోటాపోటీ నినాదాలు..
- ఖాళీ బిందెలతో బీజేపీ నిరసన..
- గరం గరంగా సాగిన తొలి ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్..

**ఈకాలం ఆదిలాబాద్:** ఆదిలాబాద్ లో తొలి మున్సిపల్ సమావేశం రాసాబాసగా మారింది. పాలకవర్గం ఏర్పడిన తరువాత నిర్వహించిన మొదటి సమావేశంలోనే కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కౌన్సిలర్ల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష అధ్యక్షతన జరిగిన తొలి సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. ఈ క్రమంలో ఏజెండాను చదివి వినిపించారు.దీంతో పలువురు కౌన్సిలర్లు కాలనీల్లోని సమస్యలను ప్రస్తవించగా చైర్పర్సన్,ఎమ్మెల్యేలు సమాధానాలు ఇస్తూ అభివృద్ధికి బాటలు వేస్తామని చెప్పారు.పార్టీలకతీతంగా అందరు కౌన్సిలర్లు ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అనంతరం కౌన్సిలర్లు ఏజెండాలోని అంశాలను ఆమోదం తెలియజేయడంతో కౌన్సిల్ సమావేశం ముగిసింది. అనంతరం చైర్పర్సన్,ఎమ్మెల్యేలు కౌన్సిల్ లో తీర్మాణం చేసిన అంశాలపై ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

**కౌన్సిలర్ల ఆందోళన.. ఉద్రిక్తత..**

కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్లు ఆందోళన చేపట్టారు.సమావేశంలో వివిధ ఎజెండాలు ప్రవేశపెట్టగా దానిపై చర్చించకుండానే పాస్ అని చైర్పర్సన్ అనూష ప్రకటించి వెళ్లిపోడాన్ని నిరసిస్తూ చైర్పర్సన్ చాంబర్ ఎదుట ఆందోళన చేపట్టారు. నీటి సమస్యలపై చర్చించకుండా తమకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ బీజేపీ కౌన్సిలర్లు ఖాళీ బిందెలతో చాంబర్ ఎదుట బైటాయించారు.కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య రాజకీయ వేడి నెలకొంది.ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఇరువురు పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. ఓ క్రమంలో ఇరువురు కౌన్సిలర్లు భాహాబాహికి దిగారు. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తోపులాట చోటు చేసుకుంది.

కాంగ్రెస్ కౌన్సిలర్లు బీజేపీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. మరోవైపు నుండి బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్ పర్సన్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు.విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్,ఎస్సైలు అశోక్,నాగ్నాథ్ లు అక్కడి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలోనే బీజేపీ నేత పాయల్ శరత్ అక్కడి చేరుకుని కమిషనర్ రాజును నిలదీయడంతో పోలీసులు ఆయనను నిలువరించారు.దీంతో పోలీసులు,బీజేపీ నేత పాయల శరత్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.అనంతరం డీఎస్పీ జీవన్ రెడ్డి అక్కడి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.


**బీజేపీ రౌడీయిజం చేస్తుంది..**

**- మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్..**

కౌన్సిలర్ సమావేశం 11 గంటలకు అని మూడు రోజుల ముందే సమాచారాన్ని అందించడం జరిగిందన్నారు. తాము 15 నిమిషాలు ముందుగానే వచ్చినట్టు తెలిపారు.కానీ బీజేపీ కౌన్సిలర్లు మాత్రం సమావేశానికి ఆలస్యంగా వచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే హాజరు కావడంతో ఆయనకు 45 నిమిషాలు కేటాయించడం జరిగిందన్నారు. అయిన కూడా బీజేపీ నాయకులు గొడవ చేయాలనే ఆలోచనతోనే నిరసన తెలుపుతున్నారని ఆరోపించారు. మహిళ అని కూడా చూడకుండా రౌడీ చేయిజం చేస్తున్నారన్నారు. రెండున్నర సంవత్సరాల పాటు ఎమ్మెల్యే అధికారంలో ఉండి ఎం చేశారో బీజేపీ కౌన్సిలర్లు చెప్పాలన్నారు. తరువాత తాను అన్నింటికి సమాదానం చెబుతానని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు ఎం జరిగిందో తనకు తెలియదని.. ఇప్పటి నుంచి వేరే లెక్క ఉంటుందని.. మున్సిపల్ ను పూర్తి ప్రక్షాళన చేస్తానని తెలిపారు. బీజేపీ వారు రౌడీయాజం చేస్తే తాము మాత్రం అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# ప్రతిభ ఆధారంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలి




**- అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయబాబు**

**ఈకాలం, ఆదిలాబాద్** విద్యార్థులు పదో తరువాత తర్వాత తన ఇష్టం, ప్రతిభ, ఉపాధి అవకాశములు, సామర్థ్యము ఆధారంగా తగిన కోర్స్ ఎంచుకోవాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయబాబు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సరస్వతి నగర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధారణ వ్యక్తులు కూడా తమ లక్ష్యం ఆధారముగా ఎలా ఉన్నత శిఖరాలను చేరుకున్నారో ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...







**- సావిత్రిబాయిపూలే వర్ధంతి!**

**ఈకాలం ఆదిలాబాద్ :** మాత సావిత్రిబాయి పూలే 130 వ వర్ధంతి పురస్కరించుకొని ఆదిలాబాద్ లోని మాల సంక్షేమ సంఘ భవనంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జనవరి 3 వ తేదీ 1831 సంవత్సరంలో మహారాష్ట్ర లోని సతారా జిల్లా నయాగావ్ గ్రామ లో జన్మించారు అని తెలిపారు. 1848 వ సంవత్సరంలో బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాల ప్రారంభించారని చెప్పారు. స్త్రీ విద్య, మహిళా హక్కులు, అంటరాని తనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న, సీనియర్ నాయకులు సింగరి అశోక్, అసోసియేట్ అధ్యక్షులు ముచ్చ రఘు, మేదరి స్వామి, ఉపాధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి తదితరులు

## మార్చి 18న ప్రారంభం కానున్న నల్లమల్ల అమర్నాథ్ (సలేశ్వరం) యాత్ర

**అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెంచు యువత పిలుపునిచ్చారు**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చించు యువకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింగమయ్య స్వామి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏ విధంగా స్వామివారి జాతర ఏర్పాట్లలో స్థానిక చెంచు యువత చురుగ్గా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. సలేశ్వరం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని చెంచు యువత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు లింగమయ్య స్వామి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, చెంచు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 29 వార్డ్ కౌన్సిలర్ తిరుమల- సుమన్ మల్లమారి అశోక్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్మూర్ లో నీ కమలనెహ్రూకాలనీ 29వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల-సుమన్ పెద్ద మనసుతో మల్లమారి అశోక్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 29 వ వార్డు కమలా నెహ్రూ కాలనీ కి చెందిన మల్లమారి అశోక్ తన మిత్రులతో గత వారం క్రితం బైక్ పైన నిజామాబాద్ వెళ్లేటప్పుడు మార్గమధ్యంలో బండి అదుపుతప్పి కింద పడడంతో అశోక్ కాలు విరిగి చాలా గాయాలు తగిలాయి. వారి మిత్రులు కూడా పలుచోట్ల తీవ్ర గాయాలు కూడా అయినాయి. ఈ మధ్యనే హైదరాబాద్ లో ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన మల్ల మారి అశోక్ ను 29 వార్డ్ కౌన్సిలర్ తిరుమల-సుమన్ వారింటి కి వెళ్లి అశోక్ పరిస్థితిని అడిగి తెలుసుకుని చాలా పేద కుటుంబం కావడంతో తిరుమల-సుమన్ పెద్ద మనసుతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి గూజ వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని వారి కుటుంబానికి ధైర్యం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శీల నాయకులు పాషా, వినోద్, సాయి, రాజు, సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సర్పంచ్ లను సన్మానించిన వినయ్ కుమార్ రెడ్డి



నందిపేట్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం సర్పంచ్ లను నందిపేట్ సర్పంచ్ సిలిండర్ లింగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మంద మహిపాల్ మాజీ జడ్పిటిసి సుదర్శన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి ని మున్నూరు కాపు సంఘం సభ్యులు సర్పంచులు ఉపసర్పంచ్లు ఘనంగా శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నందిపేట మండలం మరియు డొంకేశ్వరం మండలం సర్పంచులు ఉప సర్పంచులు మండల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనుచరులు మున్నూరు కాపు సంఘం సహోదరులు భారీగా పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షపదవికి గొంది మురళి నామినేషన్



దమ్మపేట సివిల్ , ఫస్ట్క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది గొంది మురళీ మోహన్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు .దమ్మపేట కోర్టు లో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను గెలిపిస్తే , న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ,సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రావటానికి కృషి చేస్తానని ,న్యాయవాదుల సమస్యలపట్ల ,బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉడతనేని శ్రీనివాసరావు ,శ్యాం సుధాకర్ , లక్కినేని నరేంద్రబాబు , తామా బాలరాజు ,దర్గా వలి , అరుణ కుమారి ,భవాని , టి .సంజయ్ ,కాలం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు .

